కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బానోత్ శంకర్ నాయక్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంగళవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు.

సైన్స్‌పై ఆసక్తిని పెంచుకోవాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తిని పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి సూచించారు. మంగళవారం డీఈవో కార్యాలయంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఫిజికల్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన మాధవాపురం జడ్పీహెచ్ ఎస్ విద్యార్థి విష్ణువర్ధన్‌ను సత్కరించారు. అనంతరం అధికారులు, ఉపాధ్యాయ బృందం విష్ణువర్ధన్‌తోపాటు గైడ్ టీచర్ బాబురెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సంకా భద్రీనారాయణ, ఏఎంవో ఆజాద్, అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, సునీత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న షీటీమ్ ఎస్సై సునంద

అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు

బయ్యారం, ఫిబ్రవరి 18 : అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీమ్ ఎస్ఐ సునంద, బయ్యారం ఎస్సై తిరుపతి అన్నారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ బాలికల, బాలుర పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మాయిలను వేధించే ఆకతాయిలపై కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలు కూడా ఎవరినీ గుడ్డిగా నమ్మొద్దని, వ్యక్తిగత విషయాలు, వ్యక్తిగత ఫొటోలని సోషల్ మీడియాలో షేర్ చేయొద్దన్నారు. వాటిని అడ్డుపెట్టుకొని బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఒకవేళ ఎవరైనా బ్లాక్‌మెయిల్ చేస్తే ఇబ్బందిపడకుండా షీ టీమ్‌ను సంప్రదించాలని, వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. మానవ అక్రమ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, క్యూఆర్ కోడ్ పిటిషన్, సైబర్ సెక్యూరిటీ సేవలు, 1930, పోక్సో చట్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఎంఈవో దేవేందర్‌చారి, షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, సౌభాగ్య, రమేశ్, జయశ్రీ పాల్గొన్నారు.

ఫింగర్ ప్రింట్ ఎస్సైకి అజిజుల్ హాకీ ట్రోఫీ

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 : జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఫింగర్ ప్రింట్ యూనిట్ ఎస్సై శివకుమార్‌కు కేంద్ర స్థాయిలో ప్రతిష్టాత్మక ఖాన్ బహదూర్ అజిజుల్ హాకీ ట్రోఫీ లభించింది. సెంట్రల్ ఫింగర్ ప్రింట్ బ్యూరో ఆల్ ఇండియా బోర్డ్ పరీక్షల్లో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని ఎస్సై శివకుమార్ ప్రథమ స్థానంలో నిలిచారు. అఖిల భారత పింగర్ ప్రింట్ బ్యూరో నిర్దేశకులు ప్రతిష్టాత్మకమైన ఖాన్ బహదూర్ అజిజుల్ హాకీ ట్రోఫీని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానందా రాయ్ చేతుల మీదుగా అందుకున్నారు. మంగళవారం జిల్లా హెడ్ క్వార్టర్‌లో నిర్వహించిన సమావేశంలో ఎస్సై శివకుమార్‌ను ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్, అధికారులు అభినందించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 18 : వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా ఆర్‌టీవో సాయిచరణ్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం వాహన తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడ్‌తో వెళ్తున్న గూడ్స్‌వాహనం, ఆటోను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. కారు డ్రైవ్ చేస్తున్నప్పుడు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగించాలన్నారు. అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఆటోలు, గూడ్స్ వాహనాల్లో పరిమితికి మించి ఎక్కువగా ప్రయాణికులను తీసుకెళ్తున్నారని, దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై కేసు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్టీవో వెంకట్‌రెడ్డి, నెల్లికుదురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీతంపేటలో మెగాపశు వైద్య శిబిరం

గార్ల, ఫిబ్రవరి 18ఐ సీతంపేట గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు. పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో గార్ల పశు వైద్యాధికారి సురేశ్‌కుమార్, డోర్నకల్ పశు వైద్యాధికారి నాగేశ్వరరావు, ముల్కనూర్ పశువైద్యాధికారి శ్రావణ్ కుమార్, గోపాల మిత్ర సూపర్ వైజర్ సురభి నర్సింహారావు, సిబ్బంది శేఖర్, చందూలాల్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
తొర్రూర్ బ్రాంచ్
మెయిన్ రోడ్, తొర్రూర్, మహబూబాబాద్ జిల్లా-506 163.

బంగారు ఆభరణాల బహిరంగ వేలం ప్రకటన

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తొర్రూర్ బ్రాంచ్ ఆవరణలో 10-03-2025న సాయంత్రం 4.00 గంటలకు క్రింద తెలిపిన గడువు మీరిన/ఎన్‌పీఏ బంగారు రుణ ఖాతాలతో బ్యాంక్‌కు తనఖా పెట్టిన బంగారు ఆభరణాలను బహిరంగ వేలం ద్వారా అమ్మ బడును. రుణ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి:

బంగారు రుణ ఖాతా నెం.	రుణగ్రహీతల పేరు/చిరునామా	స్థూల బరువు
155116540009556	శ్రీ వరిపెల్లి అశోక్, తండ్రి: నర్సయ్య, 3-13/1, SVN రోడ్, తొర్రూర్, శివాలయం దగ్గర, తొర్రూర్, వరంగల్-506 163.	125.50 గ్రాములు
155116540009371		27.50 గ్రాములు

ఆసక్తి గల వ్యక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తొర్రూర్ బ్రాంచ్, మెయిన్ రోడ్, మహబూబాబాద్ జిల్లా-506 163 వారి పేరున రూ. 10,000/-లను డిడి/నగదు (తిరిగి చెల్లించబడును) రూపములో బయానాగా చెల్లించి వేలములో పాల్గొనవలెను. ఏ కారణము తెలుపకుండా వేలము అంగీకరించు/తిరస్కరించు/వాయిదా వేయు/రద్దు చేయు హక్కు బ్రాంచ్ మేనేజర్‌కు కలదు.
సం/- బ్రాంచ్ మేనేజర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఇసుక మాఫియా మాయాజాలం?

- గ్రామాల్లో చెక్‌పోస్టులతో ఇసుక అక్రమ రవాణాకు చెక్
- కొత్త దారులు వెతుకుతున్న అక్రమార్కులు
- డంపుల నుంచి రాత్రి వేళల్లో అక్రమ రవాణా
- పోలీసులకు సవాల్ విసురుతున్న దందాదారులు

నర్సింహులపేట, ఫిబ్రవరి18 : ఇసుక మాఫియా పోలీసులకు సవాల్ విసురుతున్నది. ఇసుక అక్రమ రవాణాను ఆపేందుకు ఎన్ని పకడ్బందీ చర్యలు తీసుకున్నా ఫలితం శూన్యంగా కనిపిస్తున్నది. అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొందరు దందాకు కొత్తదారులు వెతుకుతున్నారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. నర్సింహులపేట మండల వ్యాప్తంగా ఆకేరువాగు ప్రవాహించే కొమ్ముల వంచ, జయపురం, కౌసల్యదేవిపల్లి, బొజ్జన్నపేట, రామన్నగూడెం, ఫకీరతండా గ్రామాల పరిధిలో నుంచి ఇసుకను తరలించకుండా వాగు పరిసరాల్లో గట్టి నిఘా వేశారు. దీంతో కొద్ది రోజులు ఇసుక అక్రమ రవాణా ఆగి నా, మళ్లీ దందాదారులు కొత్త దారులు వెతుకుతున్నారు. రాత్రి సమయాల్లో అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. గతంలో ఇసుక తవ్వుకొని గ్రామాల్లో డంపులు ఏర్పాటు చేసుకున్న వ్యక్తులు రాత్రివేళలో రవాణా చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంతకాలం లాభాలు గడించిన ఇసుక మాఫీయా, ఇప్పుడు డంపుల్లో ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు పలుకుబడి కలిగిన నాయకులు అధికారులతో బేరం కుదుర్చుకొని అక్రమ ఇసుక డంపులను ఎత్తిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇసుక అక్రమంగా రవాణా చేసి డంపులుగా ఏర్పాటు చేసుకున్న దందాదారులు రాత్రి వేళల్లో అధికారుల కండ్లు కప్పో, లేక వారి కనుసైగల్లోనే అక్రమ రవాణా కొనసాగిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. నర్సింహులపేటతోపాటు జయపురం, బొజ్జన్నపేట, కౌసల్యదేవిపల్లి గ్రామాల్లో ఇసుక డంపులు ఉన్నట్లు రెవెన్యూ అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు డంపులను సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కొమ్ములవంచ, నెల్లికుదురు, బ్రాహ్మణకొత్తపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు

సోమవారం రాత్రి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్

కురవి: చెరువు కట్టపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్న ఆర్డీవో కృష్ణవేణి

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

కురవి, ఫిబ్రవరి 18 : ఈనెల 26న మహాశివరాత్రిని పురస్కరించుకొని జరిగే భద్రకాళీ సమేత వీరభద్రస్వామి మహాజాతరకు వచ్చే భక్తులకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆలయ పరిసరాల్లో జరుగుతున్న జాతర పనులను కురవి తహసీల్దార్ సునీల్ రెడ్డి, డీఎస్పీ తిరుపతిరావుతో కలిసి పరిశీలించారు. సంత, నాగుమయ్య దేవస్థాన ఆవరణలోని కల్యాణమండప ఆవరణ, చెరువు కట్ట, ఎస్సారెస్పీ కాల్వ రోడ్డు, ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఎస్సారెస్పీ కాల్వ రోడ్డుకు ఎగుడు దిగుడు లేకుండా మరమ్మతు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు అధికారులు డైవర్షన్‌ను పాటించాలని, ఖమ్మం నుంచి కురవికి వచ్చే రహదారిని ఆనుకొని ప్రమాదకరంగా మారిన వ్యవసాయ బావి వద్ద రెయిలింగ్ ఏర్పాటుచేయాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, సీఐ సర్వయ్య, ఎస్సై సతీశ్, కరెంటు ఏఈ శారద, పాలకమండలి, అధికారులు పాల్గొన్నారు. అనంతరం జాతర పోస్టర్‌ను అధికారులు ఆవిష్కరించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కేసముద్రం, ఫిబ్రవరి 18 : సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన నాటి నుంచి గ్రామంలో చేపట్టిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కార్యదర్శుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొటారి రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పలువురు కార్యదర్శులు ఎంపీడీవో క్రాంతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన నాటి నుంచి పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సమస్య, పరిష్కారం కోసం బయట అప్పులు తీసుకొచ్చి పనులు చేశామని తెలిపారు. పెట్టుబడి భారంగా మారుతున్నదని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆగస్టు నెల నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు ఇస్సంపల్లి నాగార్జున, అరుణ్‌జ్యోతి, దుర్గయ్య, రఘువీర్, శైలజ, రమ్య, విజిత, మంజుల, శ్రీనివాస్‌రెడ్డి, వినయ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి ..

బయ్యారం: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సెక్రటరీలు ఎంపీడీవో విజయలక్ష్మికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. పంచాయతీలుకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో ఇబ్బందిపడుతున్నట్లు తెలిపారు. సెక్రటరీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు రాజ్‌కుమార్, శ్రీధర్, మోతీలాల్, రాంబాబు, రవి, ప్రియా, శిరీష, హనుమంతు పాల్గొన్నారు.

ఘనంగా ఎర్రబెల్లి ఉష జన్మదిన వేడుకలు

తొర్రూరు, ఫిబ్రవరి 18 : మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, మాజీ జడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్ సౌజన్యంతో, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని తొర్రూరు స్థానిక జయశంకర్ సర్కిల్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ తరహా సేవా కార్యక్రమాలు నిరుపేదలకు ఎంతో మేలు చేస్తాయన్నారు.

పెద్దవంగరలో..

పెద్దవంగర : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు జన్మదినాన్ని మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరిరావు, నాయకులు రఘు, జ్ఞానేశ్వరాచారి, రవి పాల్గొన్నారు.

నెమలిని పోలీసులకు అప్పగించిన దంపతులు

దంతాలపల్లి, ఫిబ్రవరి 18 : మండలంలోని బొడ్లాడ గ్రామంలో అడవి నుంచి గ్రామానికి వచ్చిన నెమలిని పట్టుకొని పోలీసులకు అప్పగించిన ఘటన మండలంలో మంగళవారం జరిగింది. ఎస్సై రాజు కథనం ప్రకారం.. బొడ్లాడ గ్రామానికి చెందిన ప్రభాకర్ దంపతులకు నెమలి గాయాలతో కనిపించింది. దీంతో పోలీసులకు సమాచారం అందించగా, వారు దానిని చేరదీసి అటవీ అధికారులకు అప్పజెప్పారు. అనంతరం ఆ దంపతులను పోలీసులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికాది సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్చి మార్కెట్‌ను సందర్శించిన సీఐ

కేసముద్రం, ఫిబ్రవరి 18: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో ని మిర్చి యార్డును మంగళవారం మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య సందర్శించారు. ఈ ఏ డాది మర్చి ధర పూర్తిగా పడిపోయింది. గతేడాది క్వింటాల్ మిర్చి ధర రూ.23వేలు ఉండగా, ఈ ఏడాది క్వింటాల్‌కు రూ.13వేలకు పడిపోయింది. అంతేకాకుండా, వ్యాపారులు మిర్చి కాంటాలు నిర్వహించే సమయంలో తూకంలో తేడా చేస్తున్నారు. గ్రాముల్లో వచ్చిన వాటిని పరిగణలోకి తీఉకోకుండా కేజీల్లో వచ్చిన వాటికి మాత్రమే పరిగణలోకి తీసుకొని కమీషన్ పేరుతో వందకు రూ.2 కోత విధించి డబ్బులు చెల్లిస్తున్నారు. దీంతో ఆగ్రహించిన రైతులు కొన్ని మార్కెట్‌లల్లో ఆందోళనలు చేపడుతున్నారు. ఆందోళనలు చేయకుండా పోలీసులు ముందస్తుగా మార్కెట్‌లను సందర్శించి అధికారులకు తగిన సూచనలు, సలహాలు అందిస్తున్నారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ఆయన వెంట ఎస్సై మురళీధర్‌రాజ్, కార్యదర్శి అమరలింగేశ్వరరావు ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

కురవి(సీరోలు), ఫిబ్రవరి 18 : కురవి మండల కేంద్రానికి జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ తన పుట్టిన రోజును పురస్కరించుకొని సీరోలు మండలం కొత్తూర్(సీ) జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగత విద్యార్థులకు పరీక్షలో ఉపయోగపడేలా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీరోలు ఎంఈవో ఇస్లావత్ లచ్చిరాం నాయక్, మలిశెట్టి వేణు, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం కురవి మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణలో జర్నలిస్టు సంఘం జిల్లా నాయకుల సమక్షంలో మొక్కలను నాటారు.

మిస్సింగ్ కేసు నమోదు

నర్సింహులపేట : పడమటిగూడెం గ్రామానికి చెందిన ఒకరు తప్పిపోయినట్లు మంగళవారం ఎస్సై మాలోత్ సురేశ్ తెలిపారు. పడమటిగూడెం గ్రామానికి చెందిన చింతకుట్ల యాకయ్య(30) జనవరి 31న మరిపెడ మండలం చిల్లంచర్లలో తమ బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ దొరకలేదు. యాకయ్య తొర్రూరు పట్టణంలోని మున్సిపాలిటీలో పనిచేయడం చేస్తున్నాడు. తల్లి యాకమ్మ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బహుజనులను టార్గెట్ చేసిన కాంగ్రెస్

డోర్నకల్ : కాంగ్రెస్ పార్టీ బహుజన నాయకులను టార్గెట్ చేసిందని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి విజయ్‌కాంత్ అన్నారు. మంగళవారం డోర్నకల్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఎస్పీ చీఫ్ మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత ఉదిత్‌రాజ్‌ను 24 గంటల్లో అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఐతం ఉపేందర్, కొంగ్రు అరుణ్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

బయ్యారం, ఫిబ్రవరి 18 : సీపీఎస్, యూపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకపోతే ఉద్యమం తప్పదని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ మండలం అధ్యక్షుడు బానోత్ రవీందర్‌నాయక్, ప్రచార కార్యదర్శి శ్రీకాంత్‌నాయక్ అన్నారు. సీపీఎస్, యూపీఎస్‌ను వ్యతిరేకిస్తూ వచ్చే నెల 2న హైదరాబాద్ (ఇందిరాపార్క్)లో నిర్వహించే యుద్ధభేరి మహాధర్నా పోస్టర్‌ను ఎంఈవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్స్ స్కీమ్‌ను రద్దు చేయకుండా దానిస్థానంలో యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం టీఎస్‌సీపీఎస్ఈయూ నాయకులు శ్రీనివాస్, సుధాకర్, లక్ష్మీనారాయణ, సునీల్, రామకృష్ణ, పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, రవి, ధనుంజయ, లక్ష్మయ్య, విజయ పాల్గొన్నారు.

ఓటర్ కార్డుల్లో అడ్రస్ మారుస్తామని మోసం

నెల్లికుదురు, ఫిబ్రవరి 18 : ఓటరు కార్డులో అడ్రస్, పేర్లు మారస్తామని మోసం చేస్తూ, ఒక్కొక్కకరి నుంచి రూ.150 వసూలు చేస్తున్న వారిని గ్రామస్తులు అడ్డుకొని వెళ్లగొట్టిన ఘటన మండలంలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో ఇద్దరు వ్యక్తులు లాప్‌టాప్‌లతో వచ్చి ఓటరుకార్డుల్లో అడ్రస్, పేరు తదితర వాటిని అప్‌డేట్ చేస్తామంటూ గ్రామంలో ఓ ప్రదేశంలో ఈ తతంగం నడిపిస్తున్నాడు. కొంతమంది ప్రజలు రూ.150చెల్లించి అడ్రస్‌ను మార్పించుకున్నారు. సంబంధిత ప్రజలకు తాత్కాలికంగా అడ్రస్‌ను మారుస్తూ కార్డులు ఇచ్చారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి అక్కడికి చేరుకొని వీళ్లు ఫేక్ మనుషులని చెప్పి అక్కడి నుంచి వెల్లగొట్టారు.

నీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ రూపొందించాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 : వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. మంగళవారం ఆమె హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సాగునీరు, తాగునీరుకు నిర్మాణ రంగం, విద్యుత్ అంతరాయం లేకుండా అర్హత గల ప్రతిరైతుకు రైతుభరోసా అందించాలన్నారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అర్హులైన వారందరికీ రేషన్ కార్డ్‌లు జారీ చేసేందకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జడ్పీ సీఈవో పురుషోత్తం, ఇంజనీరింగ్ శాఖ ఏఈలు పాల్గొన్నారు.

యూరియా కొరత.. రైతుల కలత..

- ఎరువుల దుకాణాల ఎదుట బారులు తీరుతున్న రైతులు
- పంట చేతికొచ్చే వేళ అన్నదాతల ఇబ్బంది
- ఇంకా 1500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని అంచనా

తొర్రూరు, ఫిబ్రవరి 18 : యూరియా కొరతతో తొర్రూరు మండల రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సరిపడా నిల్వలు లేక మూడు రోజులుగా ఎరువుల కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తొర్రూరు మండలంలో సుమారుగా 5,500 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. వీటికి 3వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. కానీ, ఇప్పటి వరకు కేవలం 1500 మెట్రిక్ టన్నులు మాత్రమే అందింది. ఇంకా 1500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమున్నది. పంటలు చేతికొచ్చే వేళ యూరియా అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే మేల్కొని సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఎరువుల పంపిణీ పర్యవేక్షణను పటిష్టంగా అమలు చేయాలని కోరుతున్నారు. కాగా, ఎరువులు, పురుగు మందుల వాడకంపై రైతులకు సరైన అవగాహన లేక విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేస్తున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి అవగాహన సదస్సులు నిర్వహించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

జిల్లాలోనే యూరియా కొరత ఉంది.. మండల వ్యవసాయ అధికారి భాస్కర్

మండలానికి దాదాపు వెయ్యి నుంచి 1500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంది. కానీ, సరఫరాలో కొంత ఆటంకం ఏర్పడింది. అందుకే యూరియా అందుబాటులో లేదు. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తాం. యూరియా వాడకం, ఉపయోగంపై రైతులకు అవగాహన కల్పించేందుకు సదస్సులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం. కానీ, ప్రస్తుతానికి ప్రభుత్వం రైతు భరోసా వంటి పథకాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నది. అందుకే అవగాహన కార్యక్రమాలు కొంచెం ఆలస్యమవుతున్నాయి.

తొర్రూరు కో ఆపరేటివ్ ఫర్టిలైజర్స్ షాపు ఎదుట రైతులబారులు

రాష్ట్రానికి వన్నెతెచ్చిన పోలీస్ అంజయ్య

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 : ఆల్ ఇండియాలో సిల్వర్ మెడల్ పొంది తెలంగాణ రాష్ట్రానికి పోలీస్ అంజయ్య వన్నె తెచ్చారని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. సిల్వర్ మెడల్ సాధించిన అంజయ్యను మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ నెల 10నుంచి 15 వరకు జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో 'యాంటీ సబటేజ్ చెక్ రూమ్ సెర్చ్' విభాగంలో వీఐపీలు నివాసముండే రూమ్‌లను ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చూసే విధానంలో తెలంగాణ తరపున అంజయ్య పాల్గొని సిల్వర్ మెడల్‌ను సాధించినట్లు తెలిపారు. జార్ఖండ్ ఐజీ సిహ్నా చేతుల మీదుగా మెడల్‌ను అందుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ డీఎస్పీ శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, బాంబు స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుకను ఉచితంగా అందించాలి

మహబూబాబాద్ రూరల్: గ్రామాల్లో ఇల్లు నిర్మించుకొనే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అన్నారు. మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మా